సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్

వీధుల్లో పర్యటిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్

చింతలపాలెం, జూలై 3 : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్ అన్నారు. మండల కేంద్రంలోని పలు వీధుల్లో బుధవారం ఆయన పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ డయేరియా లక్షణాలున్న ఇద్దరిని గుర్తించి మెరుగైన చికిత్స కోసం జిల్లా దవాఖానకు వెళ్లాలని రిఫర్ చేశారు. మండల కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట హెల్త్ అసిస్టెంట్లు విజయకుమారి, కల్యాణి, ఆశ కార్యకర్తలు నిర్మల జ్యోతి, విజయకుమారి, సరోజ, నిర్మల తదితరులు ఉన్నారు.

పీహెచ్‌సీలో నర్సుల కొరత

నేరేడుచర్ల పీహెచ్‌సీలో సాధారణ కాన్పు అనంతరం తల్లీబిడ్డతో వైద్యాధికారి నాగిణి, స్టాఫ్ నర్స్ స్వాతి

నేరేడుచర్ల, జూలై 3 : నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్‌ల కొరత వేధిస్తోంది. దాంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముగ్గురు నర్సులు ఉండాల్సి ఉండగా కేవలం ఒక్క స్టాఫ్ నర్స్ మాత్రమే ఉండడం వల్ల రోగులకు సేవలు సక్రమంగా అందడం లేదు. ఈ ఆరోగ్య కేంద్రాన్ని బాలికా సంరక్షణ కేంద్రంగా గుర్తించబడి 24గంటలు గర్భిణులకు సేవలు అందించాల్సి ఉంది. ఇక్కడ ప్రసవాలు కూడా జరుగుతుండడంతో ఒకే నర్స్ సేవలందించడంలో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నేరేడుచర్ల పీహెచ్‌సీకి మరో ఇద్దరు స్టాఫ్ నర్సులను నియమించాలని, సక్రమంగా వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఒకే రోజు రెండు సాధారణ కాన్పులు : డాక్టర్ నాగిణి

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఒక్కరోజే రెండు సాధారణ కాన్పులు చేయగా తల్లి, బిడ్డ సురక్షంగా ఉన్నారని వైద్యాధికారి నాగిణి తెలిపారు. విలేకరులతో డాక్టర్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో నర్సులుంటే ప్రసవాల సంఖ్య పెరుగుతుందన్నారు.

పదవికే విరమణ.. ప్రజా సేవకు కాదు

- జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక

జడ్పీటీసీలతో చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు

సూర్యాపేట, జూలై 3 : పదవికే విరమణ అని ప్రజా సేవకు కాదని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు అన్నారు. స్థానిక జడ్పీ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం అనంతరం పదవీ కాలం ముగుస్తున్నందున జడ్పీ చైర్‌పర్సన్, సభ్యులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సహకారం ప్రజా సేవకు ఎంతో తోడ్పడిందన్నారు. జడ్పీ చైర్‌పర్సన్‌గా చెప్పిన పనులన్నీ అధికారులు పూర్తి చేశారని ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ వీవీ అప్పారావు, డీసీఎంఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జడ్పీటీసీలు, కోఅప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

ఎంపీపీ, ఎంపీటీసీలకు వీడ్కోలు సన్మానం

కోదాడ రూరల్ : మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు ఎంపీపీ మల్లెల రాణి, జడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి, ఎంపీటీసీలను బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, మాజీ ఎడమ కాల్వ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరావు, ముత్తవరపు పాండురంగారావు, ఎస్‌కే అల్తాఫ్ హుస్సేన్, సాధినేని అప్పారావు, వంగవీటి రామారావు, ఎస్‌కే ఉద్దండు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడం ఆనందదాయకం : ఎంపీపీ, జడ్పీటీసీ

సూర్యాపేట రూరల్ : ప్రజలకు సేవ చేయడం ఆనందదాయకమని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో వారిని సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ బాలకృష్ణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సహకారంతో సమస్యల పరిష్కారం : ఎంపీపీ కవిత

తుంగతుర్తి, : ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో సమస్యలను పరిష్కరించామని ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ వీడ్కోలు సమావేశం నిర్వహించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, తాసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, ఎంఈఓ బోయిన లింగయ్య, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


ఎంపీపీ, జడ్పీటీసీలను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు

ప్రజల సహకారం మరువలేనిది : ఎంపీపీ

హుజూర్‌నగర్‌రూరల్ , జూలై 3 : మండలాభివృద్ధిలో ప్రజల సహకారం మరువలేనిదని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. సంఘమిత్ర భవన ఆధునీకరణ, అభివృద్ధి పనులకు బుధవారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ ఎంపీడీఓ లావణ్య, ఏపీఎం తుమ్ముల స్వరూప, డీసీఎంఎస్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజల మధ్యే ఉంటా : ఎంపీపీ పార్వతి

మఠంపల్లి, జూలై 3 : నిరంతరం ప్రజల మధ్యే ఉంటానని ఎంపీపీ ముడావత్ పార్వతి కొండానాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సన్మానం చేశారు. రిటైర్డ్ ఎంపీడీఓ మామిడి జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, నాయకులు సాముల శివారెడ్డి, మంజూనాయక్, ఆదూరి కిషోర్‌రెడ్డి, వెంకటనారాయణ, చిలక గురవయ్య, బచ్చలకూరి బాబు, నాగునాయక్, ఆయాశాఖల అధికారులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతం చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ నందలాల్

సూర్యాపేట, జూలై 3 : అమ్మ ఆదర్శ పాఠశాలలో గుర్తించిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై విద్యా శాఖ, ఇంజినీర్లతో బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 23 మండలాల్లో గుర్తించిన 330 పాటశాలల్లో నిర్దేశించిన సమయానికి మైనర్ పనులు పూర్తి చేయాలని, మరమ్మతులకు రూ.6.13 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. పనుల పురోగతిపై వారానికోసారి నివేదిక అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్, వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి : సీఐ రాజశేఖర్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ రాజశేఖర్

సూర్యాపేట అర్బన్, జూలై 3 : ప్రతి విద్యార్థి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట సీఐ రాజశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు. వ్యక్తిగత వివరాలను అపరిచితులకు ఇవ్వొద్దని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీ వంటివి ఎవరికి చెప్పవద్దన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు రాజశేఖర్, అశోక్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సైదులు, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

చిలుకూరు ప్రాథమిక సహకార సంఘంలో రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

రైతు భరోసా నివేదిక ప్రభుత్వానికి అందిస్తాం

- జిల్లా సహకార అధికారి పద్మ

కోదాడ రూరల్/చిలుకూరు/గరిడేపల్లి/మఠంపల్లి జూలై 3 : రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని జిల్లా సహకార అధికారి పద్మ అన్నారు. పట్టణం, ఎర్రవరం, కాపుగల్లు గ్రామాల పీఏసీఎస్ కార్యలయాల్లో బుధవారం నిర్వహించిన అభిప్రాయాల సేకరణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, నలజాల శ్రీనివాస్‌రావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఇందిరార, వైస్ చైర్మన్ బుడిగం నరేశ్, డైరెక్టర్లు, సీఈఓలు, రైతులు పాల్గొన్నారు.

చిలుకూరు మండల కేంద్రంతో పాటు బేతవోలు, నారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం రైతు భరోసాపై రైతుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఆడిటర్లు శ్రీనివాస్, అంబేద్కర్, మానిటరింగ్ అధికారి బడేసాబ్, చైర్మన్లు అలసకాని జనార్దన్, కొండా సైదయ్య, బజ్జూరి రవీందర్‌రెడ్డి, ఏఓ శ్రీధర్, సీఈఓలు సాకి వెంకటేశ్వర్లు, చిలువేరు లక్ష్మీనారాయణ, పాష, ఏఈఓ శిరీష, చంద్రశేఖర్, స్వాతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి మండలం రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, ఎంపీటీసీ బాల్దూరి సందీప్, డైరెక్టర్లు, ఇన్‌చార్జి ఏఓ స్వర్ణ, ఏఈఓ గోపి, రైతులు పాల్గొన్నారు.

మఠంపల్లిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్యతో కలిసి డీసీఈఓ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రిజస్ట్రార్ బి.అంజయ్య రైతులతో సమావేశం నిర్వహించారు.

సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాణోతు బాబూనాయక్, డీసీసీబీ డైరెక్టర్ కొమ్ము కరుణ సైదులు, సహకార సంఘం కార్యదర్శి బత్తుల తిరుపతయ్య, ఏఈఓలు భవన్, శ్రావ్య, మాజీ ఎంపీపీ సాముల శివారెడ్డి, మాజీ జడ్పీటీసీ సింగారపు అరుణ సైదులు, మాజీ ఎంపీటీసీ ప్రభుదాసు, డైరెక్టర్లు కుర్రె రామ నర్సయ్య, లింగయ్య, రామ నర్సమ్మ, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరుపాలి : ఎస్ఎఫ్ఐ

సూర్యాపేట ఏరియా దవాఖాన ఎదుట నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

బొడ్రాయిబజార్, జూలై 3 : ఆత్మకూర్.ఎస్ మండలం ఎస్సీ హాస్టల్‌లో 7వ తరగతి విద్యార్థి శ్యామ్ మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, టీజేఎస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జనరల్ దవాఖాన ఎదుట శ్యామ్ బంధువులతో కలసి ధర్నా నిర్వహించి మాట్లాడారు. విద్యార్థి మృతిపై అనేక అనుమానాలున్నాయని, డెడ్ బాడీని తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా దవాఖానకు తరలించడం ఏంటని ప్రశ్నించారు. వార్డెన్ స్థానికంగా ఉండకపోవడం, వాచ్‌మెన్, కేర్ టేకర్ లేక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థి కుటుంబానికి రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లపై జిల్లా అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, ప్రతి రోజూ హాస్టళ్లను సందర్శించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్, జిల్లా నాయకులు తాళ్ల వినయ్, యాతాకుల ప్రవీణ్, వేణు, వెంకట్, అరుణ్, శివ, వంశీ, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు సింహాద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

సూర్యాపేట అర్బన్, : విద్యార్థి శ్యామ్ కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు డిమాండ్ చేశారు. మృతికి కారకులను సస్పెండ్ చేసి, విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఏరియా దవాఖానలో బుధవారం విద్యార్థి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

బాసర ట్రిపుల్ ఐటీకి ఇమాంపేట ఆదర్శ విద్యార్థుల ఎంపిక

సూర్యాపేట రూరల్, జూలై 3 : బాసర ట్రిపుల్ ఐటీ ప్రవేశ ఫలితాల్లో మండల పరిధిలోని ఇమాంపేట ఆదర్శ పాఠశాల నుంచి 13 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్స్‌పాల్ బి. శంకర్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాసరలో ఇంటిగ్రేటెడ్ ఇంజినీరింగ్ కోర్సు కోసం 13 మంది ప్రవేశం పొంది ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సరికొత్త చరిత్ర సృష్టించినట్లు తెలిపారు. ఎంపికైన వారిలో జి. కల్యాణి, కె. వర్షిత్, శ్రవణ్‌కుమార్, ఎస్‌కే. ఉజ్మా, డి. అజయ్, డి. ప్రేమ్‌చంద్, జె.గౌతమ్, డి.ఆనంద్, ఎం.మనోజ్, ఎస్.ప్రణవి, కే.లయ, డి. వివేకానందిని, ఎ.దివ్యశ్రీ ఉన్నారు.

అస్లా తబస్సుమ్

పసునూర్ మోడల్ స్కూల్ నుంచి విద్యార్థిని..

నాగారం : మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ విద్యార్థిని ఎస్‌కే.అస్లా తబస్సుమ్ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కుంట రమేశ్‌కుమార్ తెలిపారు.

కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ సభ్యులు

కోదాడ రూరల్, జూలై 3 : మండల కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఏఐటీయూసీ నాయకులు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా రేవూరి సత్యనారాయణచారి, కమిటీ చైర్మన్ అంజయ్యచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లపల్లి శ్రీధర్‌చారి, ప్రధాన కార్యదర్శి నెల్లూరు భ్రమరాచారి, కోశాధికారి నంచర్ల ఉపేంద్రచారి, ఉపాధ్యాక్షుడు ఎస్‌కే అల్లాబచ్చన్, సహాయ కార్యదర్శిగా బాణాల శ్రీనివాసచారి ఎన్నికయ్యారు.

ఎంబీసీ కాల్వ లైనింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

ఆధునీకరణ పనులను పరిశీలిస్తున్న జడ్పీటీసీ సైదిరెడ్డి

హుజూర్‌నగర్ , జూలై 3 : ఎంబీసీ కాల్వ లైనింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. సాగర్ ఎడమ కాల్వ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనులను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు.

గంజాయి పట్టివేత

తిరుమలగిరి, జూలై 3 : మండలంలో బుధవారం 150 గ్రాముల గంజాయి పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేశారు. సీఐ రఘువీర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి మండల పరిధిలోని జలాల్‌పురం గ్రామ చౌరస్తాలో ఎస్ఐ సత్యనారాయణ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వయ్య వినోద్, సాకి చక్రపాణి అనుమానాస్పదంగా కనిపించగా వారిని విచారిస్తే 150 గ్రాముల గంజాయి లభించింది. ఇరువురు గంజాయి సేవిస్తూ తెలిసిన వారికి అమ్ముతున్నట్లు విచారణలో ఒప్పుకోవడంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

రైతులకు అందని పరిహారం

నాగారం, జూలై 3 : ఎస్సారెస్పీ 71 డీబీఎం ఉప కాల్వకు సంబంధించిన నష్ట పరిహారం అందకపోవడంపై నాగారం మండల వర్ధమానుకోట గ్రామానికి చెందిన రైతులు బుధవారం తాసీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2010లో ఉప కాల్వ నిర్మాణంలో విలువైన భూములు కోల్పోయామని, అప్పటి ప్రభుత్వం అధికారులు నామ మాత్రంగా నష్ట పరిహారం ప్రకటించినప్పటికీ అందరికీ అందలేదన్నారు. రైతులు యారాల రాంరెడ్డి, ఆకుల వెంకటయ్య, బుర్ర యాదగిరి, మేడం శంకరయ్య, పూలమ్మ, వెంకన్న తదితరులున్నారు.

బోలే బాబాను అరెస్ట్ చేయాలి

- ధనుంజయనాయుడు

నేరేడుచర్ల, జూలై 3 : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని హత్రాస్ జిల్లా పుల్ రఘూ గ్రామంలో జరిగిన సత్సంగ్ కార్యక్రమంలో 120 మంది మృతికి కారణమైన బోలె బాబాను తక్షణమే అరెస్టు చేయడంతో పాటు ఆ కార్యక్రమంపై సమగ్ర విచారణ చేపట్టాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు, ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బోలె బాబా పాద ధూళి సేకరించే క్రమంలో జరిగిన తొక్కిసలాటలో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించాలన్నారు. మృతి చెందిన ప్రతి ఒక్కరికి రూ. 10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కర్రీ సతీశ్‌రెడ్డి, ఊదర వెంకన్న, తక్కెళ్ల నాగార్జున తదితరులు ఉన్నారు.

బేతవోలు డబుల్ రోడ్డు విస్తరణ పనులు అడ్డగింత

చిలుకూరు, జూలై 3 : బేతవోలు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం రైతులు అడ్డుకున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా తమ పొలాల్లో ఉన్న మట్టిని తీసి రోడ్డు పోస్తున్నారని, దీని వల్ల పొలాల్లో గుంతలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మట్టిని బయట నుంచి తోలుకొని పనులు చేయాలని కోరారు. దీంతో రోడ్డు విస్తరణ పనులను తాత్కలికంగా నిలిపివేశారు. కాగా కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై చిలుకూరు పరిధిలో బేతవోలు క్రాస్‌రోడ్డు రోడ్డు నుంచి బేతవోలు వరకు ఇటీవల డబుల్ లైన్ రోడ్డు నిర్మాణానికి రూ.16కోట్లు మంజూరయ్యాయి.

ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలి : గండూరి కృపాకర్

చేతి సంచులు పంపిణీ చేస్తున్న గండూరి కృపాకర్

బొడ్రాయిబజార్, జూలై 3 : ప్రజలు పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని నివారించి, చేతి సంచులను వాడాలని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ అన్నారు. 45వ వార్డులో ఇంటర్నేషనల్ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే సందర్భంగా బుధవారం పలు వీధుల్లో చేతి సంచులను పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వార్డులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటాచారి, తాప్సి రామచంద్రయ్య, జడిగల శేఖర్, ఎండీ.లతీఫ్, కందిబండ లక్ష్మి, గుండా సరస్వతి, జడిగల ఎల్లమ్మ, సోమలింగయ్య, బాజీ, కుక్కడపు భిక్షం, మృదులాగర్ కల్యాణ్, కొప్పు సందీప్, ముత్యాల అనిల్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ బాలూనాయక్

అర్వపల్లి, జూలై 3 : మండల పరిధిలోని కాసర్లపహాడ్ జడ్పీహెచ్ఎస్‌లో పని చేసి ఉద్యోగోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులను బుధవారం ఎంఈఓ బాలూనాయక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహాచారి, ఉపాధ్యాయులు దారం నాగరాజు, ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, సీమ, వైవీ రావు, నిర్మలకుమారి, యాదగిరి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సోమయ్య, దబ్బేటి యాదగిరి, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

బీమా కుటుంబానికి ధీమా

- పోస్టల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ బాలూనాయక్

నేరేడుచర్ల, జూలై 3 : ప్రమాద బీమా తీసుకున్న వారి కుంటుంబాలు ధీమాగా ఉండవచ్చునని సూర్యాపేట డివిజనల్ పోస్టల్ సూపరిండెంట్ వడ్లమూడి వెంటకటేశ్వర్లు అన్నారు. మేడారం గ్రామం ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ద్వారా గ్రామానికి చెందిన మామిడి నాగయ్య ఆరు నెలల క్రితం టాటా ఏఐజీ నుంచి రూ.10లక్షల బీమా తీసుకున్నారు. మార్చి 12న రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందగా బుధవారం భార్య మామిడి సునీత, కుటుంబ సభ్యులకు రూ. 10లక్షల బీమా చెక్కును వెంకటేశ్వర్లు అందించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత సేవల వినియోగంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోస్ట్ ఆఫీస్ పథకాలను ఇంటింటికీ చేరవేయడం కోసం సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ కోటయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, మాజీ సర్పంచ్ సుంకరబోయిన స్వాతి మధు, నేరేడుచర్ల పోస్టల్ బ్రాంచ్ మేనేజర్ రాంబాబు, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ దయాకర్, బీపీఎంలు, ఏబీపీలు, గ్రామ ప్రజలు ఉన్నారు.

బీటీ రోడ్డు ధ్వంసం

ధ్వంసమైన బీటీ రోడ్డు

అర్వపల్లి, జూలై 3 : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని తూర్పుతండాకు ఇటీవల బీటీ రోడ్డు నిర్మించారు. కాసర్లపహాడ్ నుంచి పొలం దున్నడానికి బుధవారం ట్రాక్టర్ వీల్స్‌తో రోడ్డుపైన వెళ్లడంతో దెబ్బతిన్నది. ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తండా వాసులు కోరుతున్నారు.

రైతుభరోసా అమలు చేయాలి : సీపీఎం

మఠంపల్లి, జూలై 3 : రైతుభరోసా వెంటనే అందించాలని సీపీఎం మండల కార్యదర్శి మాలోతు బాలూనాయక్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్‌మియా, కంటు కోటయ్య, పొడిచెట్టి రాము, దాట్ల వీరబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై కేంద్రం స్పందించాలి : సీపీఎం

మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి నాగయ్య

బొడ్రాయిబజార్, జూలై 3 : పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రజా సమస్యలపై మోదీ మాట్లాడకుండా ప్రతిపక్ష పార్టీలపై ఎదురుదాడి చేయడంలో అర్థం లేదని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. స్థానిక ఎంవీఎన్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సీపీఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్‌లో నీట్ పేపర్ లీక్, రైతాంగ సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే నిరంకుశ పద్ధతుల్లో మోదీ వ్యవహరించడం తగదన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్య